# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం-30-సెప్టెంబర్-2025 | సంపుటి:3 | సంచిక:125 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in


## తెలంగాణలో మోగిన
# స్థానిక ఎన్నికల నగారా

- అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహణ
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- మూడు విడతల్లో సర్పంచ్ స్థానాలకు పోలింగ్
- రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో పల్లె పోరుకు రంగం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు వెల్లడిరచింది. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాణి కుముదిని ఎన్నికల వివరాలను వెల్లడించారు.

మిగతా 2లో..




## గిన్నిస్ రికార్డులో 'మన బతుకమ్మ కార్నివాల్'



- సరూర్‌నగర్ స్టేడియంలో 64 అడుగుల ఎత్తు బతుకమ్మ ఆకర్షణ
- వేలాది మహిళల జానపద నృత్యం.. ప్రపంచ రికార్డు సాక్ష్యం
- రంగురంగుల పూలతో బతుకమ్మలు.. పాటలతో మార్మోగిన స్టేడియం
- 'మన బతుకమ్మ కార్నివాల్' పేరిట నిర్వహించిన విశేష వేడుక
- పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- జిల్లాల నలుమూలల నుంచి మహిళల రాక.. ప్రత్యేక బస్సుల సదుపాయం

2లో

## బీసీలకు దసరా కానుకగా
# 42% రిజర్వేషన్లు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌కు సహకరించాలని విజ్ఞప్తి
- రిజర్వేషన్‌లలో మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందన్న మంత్రి
- న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళతామన్న పొన్నం ప్రభాకర్



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

ప్రజలందరికీ మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చిందన్నారు. మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరమని.. అలాగే 42 శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరంగా పేర్కొన్నారు. 'మేము ఎంతో మాకు అంతా వాటా' అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని.. కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని... ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదని స్పష్టం చేశారు.

మిగతా 2లో..




## సమాజ సేవలో ప్రైవేట్ సంస్థలు కూడా
# భాగస్వామ్యం కావాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

సమాజ సేవలో ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా భాగస్వామ్యమైతే రాష్ట్రం మరింత పురోగాభివృద్ధిలో పయనిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ విషయంలో ఈనాడు సంస్థల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుంది. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయం. సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. భూకంపం, వరద, అగ్నిప్రమాదం లాంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సంస్థలు వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనం. పాఠశాలల నిర్మాణం, ఆసుపత్రులకు సాయం, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఈనాడు ముందంజలో ఉంటుంది. ఇది కేవలం సేవ మాత్రమే కాదని, సమాజం పట్ల వారికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

ఈరోజు ఏదులాపురం మున్సిపాలిటీలోని జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి లెక్చరర్స్ కాలనీలో

మిగతా 2లో..

## స్థానిక సమరానికి బీజేపీ సై..

- కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పై ప్రజలు విసిగిపోయారు
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు
- ఎన్నికలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని ఆరోపణ
- స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు తమవేనని ధీమా

2లో



## హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభం

ఇందిరమ్మ క్యాంటీన్‌లను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




# రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం..



- బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రం
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే
- గల్లీ ఎన్నికలైనా, ఢల్లీఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే
- కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢల్లీఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు.

మిగతా 2లో..



## వేధింపులతో యువ డాక్టర్ ఆత్మహత్య

(ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు)

మహారాష్ట్ర షిర్డీలో ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు వినోద్ (30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

మిగతా 2లో..

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## తెలంగాణలో మోగిన
# స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహిస్తామని, అక్టోబర్ 23న తొలి విడత, అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ ఉంటుందని వివరించారు. సర్పంచ్ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. తొలి విడత సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 17న నోటిఫికేషన్ విడుదల చేసి, అక్టోబర్




31న పోలింగ్ జరుపుతామన్నారు. రెండో విడతకు అక్టోబర్ 21 నుంచి నామినేషన్లు స్వీకరించి, నవంబర్ 4న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇక మూడో విడతకు అక్టోబర్ 25న నామినేషన్ల ప్రక్రియ మొదలుపెట్టి, నవంబర్ 8న పోలింగ్ ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలను ప్రకటిస్తామని రాణి కుముదిని వెల్లడిరచారు. రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలోని 555 మండలాల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1.12 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఈసీ పేర్కొంది. రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్‌ను కూడా ఇప్పటికే విడుదల చేసినట్లు ఆమె తెలిపారు.

## బీసీలకు దసరా కానుకగా
# 42% రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42 శాతం రావాలి అని అడుగుతున్నామని చెప్పుకొచ్చారు. పార్టీ మెప్పు కోసం, నాయకుల మెప్పు కోసం ఎవరూ మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దని అన్ని పార్టీల బీసీ నాయకులకు తాము కోరుతున్నామన్నారు. ఇది న్యాయపరమైన కోరికగా వెల్లడిరచారు. రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారన్నారు. జయలలిత బీసీ రిజర్వేషన్లు పెంచి 9 షెడ్యూలు పె



ట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదని తెలిపారు. రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలని అన్నారు. 'అంతేకాని మీరే హామీ ఇచ్చారు.... మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా?' అని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశామని....ఇప్పుడు కేంద్రం చేయాలన్నారు. అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారని... అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడా చెప్పామన్నారు. అవేమీ చేయకుండా బీజేపీ నాయకులు కాళ్లలో కట్టె పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది... దయచేసి అన్ని వర్గాలు సహకరించాలని, 42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించి బీసీ బిడ్డల ఆగ్రహానికి గురికావద్దని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి కోరారు.

# గిన్నిస్ రికార్డులో 'మన బతుకమ్మ కార్నివాల్'



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

దసరా ఉత్సవాల్లో భాగంగా నగరంలో నిర్వహించిన ఓ బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్‌లో చోటు దక్కించుకుంది. 64 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ చుట్టూలయబద్ధంగా ఆడిన నృత్యం గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది.

'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.., ఒక్కేసి పువ్వేసి సందమామా.. చిత్తూచిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గు మ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడలోనా'అంటూ బతుకమ్మ పాటలతో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మార్మోగింది.. బంతి, చేమంతి, గునుగు, గులాబీ, తంగేడు, గడ్డిపువ్వు వంటి తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలు దర్శనమిచ్చాయి.. ఒకే వేదికపై సుమారు దివేల మంది మహిళలు బతుకమ్మ ఆడిపాడి కనువిందు చేశరు. మన బతుకమ్మ కార్నివాల్ పేరుతో ఈ వేడుక నిర్వహించారు. ఈ వేడుక అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్‌లో రికార్డుల్లోకి ఎక్కడం విశేషం.

నవరాత్రి వేడుకల్లో భాగంగా తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సరూర్‌నగర్ వేదికగా ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు ఈవెంట్'కు భారీ ఏర్పాట్లు చేశారు. ఇండోర్ సహా అవుట్ డోర్ స్టేడియాల్లో 64 అడుగుల ఎత్తు బతుకమ్మను ఏర్పాటు చేశారు.

గ్రేటర్ జిల్లాలు సహా సరిహద్దు జిల్లాల నుంచి 200 బస్సుల్లో మహిళలను ఆదివారం ఉదయమే స్టేడియానికి రప్పించి, ఆయా పాటలకు శిక్షణ ఇప్పించారు. వేడుకలో భాగంగా పాడే పాటలు, ప్రదర్శనలపై ముందే రిహార్సల్స్ చేశారు.

# హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ఈ నూతన



ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు.

తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

# రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం..

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు.



ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు.

రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

# స్థానిక సమరానికి బీజేపీ సై..

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమ



ర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ విజయానికి బలమైన పునాదులు ఉన్నాయని రాంచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తాను ఇప్పటికే 23 జిల్లాల్లో యాత్రలు పూర్తి చేశానని, మరో నాలుగు జిల్లాల పర్యటన మిగిలి ఉందని వివరించారు. ప్రజల నాడిని బట్టి చూస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నారు.

# వేధింపులతో యువ డాక్టర్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు కిషోర్, కోటేశ్వరి దంపతులకు వినోద్ ఏకైక కుమారుడు.. వినోద్ ను ఉన్నతంగా చదివివించారు.. వినోద్ డాక్టర్ కావాలని కలలు కన్నాడు. రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.. ఆ తర్వాత షిరిడీలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ప్రస్తుతం పీడియాట్రిక్ లో వినోద్ ఎండీ కోర్సు చదువుతున్నాడు. మరో ఆరు నెలల్లో కోర్సు పూర్తి కానుంది.. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీలో హెచ్ఓడీ, కొందరు సిబ్బంది వేధింపులు గురి చేయడంతో మనస్థాపానికి గురైన వినోద్.. తన రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి దండ్రులు కష్టపడి, అప్పులు చేసి ఎన్నో ఆశలతో కొడుకును ఎంబిబిఎస్ చదివించారు.. పీజీ కూడా పూర్తి చేయించి..డాక్టర్ గా చూడాలని వారు ఎన్నో కలలు కన్నారు.. ఇంతలోనే.. వారి ఆశలు అడియాశలయ్యాయి.. వినోద్ చిన్నతనం నుంచి చదువుల్లో మెరిట్ స్టూడెంట్.. అని.. చదువే లోకంగా ఉండేవాడని గ్రామస్థులు తెలిపారు. వినోద్



ను తరచూ అవమానాలకు గురిచేయ్యడం తోపాటు.. వేధింపులకు గురిచేయ్యడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడి మృతితో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.. వినోద్ మృతితో రాయన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

## సమాజ సేవలో ప్రైవేట్ సంస్థలు కూడా
# భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఈనాడు యాజమాన్యం, సిబ్బంది తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. గత ఏడాది మున్నేరు వరద ముంపుతో జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం పూర్తిగా నీట మునిగి నిరుపయోగంగా మారింది. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో ఈ పాఠశాల కొత్త భవనం నిర్మించడం జరుగుతోంది. కేవలం పత్రిక మాత్రమే కాదు,సమాజానికి శక్తిగా నిలుస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత.మున్నేరు వరదలతో తీవ్రంగా



దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయం.

# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి





**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు:**

మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు.

గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

---

## గ్రూప్1లో విజయకేతనం ఎగురవేసిన వంగ అక్షయ్ కుమార్ రెడ్డి

- పట్టుదలతో సాధించిన డీఎస్పీ ఉద్యోగం





**మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 29:** కృషి, పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ అక్షయ్ కుమార్ రెడ్డి. గ్రూప్1 పోటీ పరీక్షల్లో 228వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా నియామకం పొందారు.జగద్గిరిగుట్ట ఆల్విన్ కాలనీలో నివాసం ఉంటున్న అక్షయ్ చిన్ననాటి నుండి అక్కడే చదువుకున్నారు. సీఏ, ఎం.ఏ ఎకనామిక్స్ పూర్తి చేసిన అనంతరం సివిల్ సర్వీసెస్‌కి సిద్ధమయ్యారు. అదే సమయంలో గ్రూప్1 పరీక్ష రాసి విజయాన్ని సొంతం చేసుకున్నారు.ఏడు సంవత్సరాల క్రితం గుండెపోటుతో తండ్రి మృతి చెందగా, తల్లి రేణుక ఇచ్చిన ప్రోత్సాహమే తనకు బలమైందని అక్షయ్ చెబుతున్నారు. "ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఎవరికైనా అనుకున్న లక్ష్యం సాధ్యమే. ఈ విజయానికి కారణం నా తల్లి చేసిన త్యాగమే" అని ఆయన భావోద్వేగంతో అన్నారు.

అక్షయ్ విజయంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

---

## ఎంపీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;**



అడిషనల్ డీసీపీ ( అడ్మిన్)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.రామానుజం సోమవారం రాత్రి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.

---









# సమాజ సేవలో అగ్రగామి ఈనాడు

- జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన
- రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మాణం

ఖమ్మం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి సోమవారం లెక్చరర్స్ కాలనీలో శంకుస్థాపన జరిగింది. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ కొత్త భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఈనాడు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఈనాడు కేవలం పత్రిక మాత్రమే కాదని, సమాజానికి అండగా నిలిచే శక్తిగా నిలుస్తోందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత అని గుర్తు చేశారు. మున్నేరు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం వారి సేవా తపనకు నిదర్శనమని కొనియాడారు.

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని, అయితే ప్రభుత్వంతో పాటు సమాజం నుండి కూడా ఇలాంటి సేవా దృక్పథం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయమని, సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. భూకంపం, వరద, అగ్నిప్రమాదం వంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సహాయనిధి ద్వారా వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనమని పేర్కొన్నారు. పాఠశాలల నిర్మాణం, ఆసుపత్రులకు సాయం, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఈనాడు ముందంజలో ఉందని ప్రశంసించారు. ఇది కేవలం సేవ మాత్రమే కాదని, సమాజం పట్ల ఉన్న నిజమైన కట్టుబాటు అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

---



## దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు:** బోనకల్లు మండలం బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం కన్వీనర్ తుటి కుంట్ల గ్రామం వేమూరి ప్రసాద్ తండ్రిగారైన వేమూరి నారాయణ దశదినకర్మకు హాజరైన చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు మంకెన రమేష్ చింతకాని మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మండల రైతు నాయకులు గడ్డం శ్రీను తదితరులు హాజరైనారు.

---




## హాస్టల్ కార్మికుల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి: సిఐటియు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, డైలీవేజ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పది నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. హాస్టల్ కార్మికులకు తక్షణమే పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి. కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.

సమ్మె ప్రాంగణంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొలికపోగు సర్వేశ్వర రావు మాట్లాడుతూ, 2017లో గిరిజన సంక్షేమ శాఖ జారీ చేసిన జీవో 527 కారణంగా కేటరింగ్ విధానం అమలు చేయడం వల్ల ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు 12 వేల నుండి 9,200 రూపాయలకు తగ్గిపోయాయని విమర్శించారు. 2021లో తెచ్చిన జీవో 64 వలన కూడా డైలీవేజ్ కార్మికులు నెలకు 4 నుండి 12 వేల వరకు నష్టపోతున్నారని తెలిపారు.

వేతనాల సమస్య తక్షణమే పరిష్కరించాలని, జీవో 527, 64లను రద్దు చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, పని చేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని, వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

"ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె మరింత ఉధృతం అవుతుంది" అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కార్మికులు సుశీల, సీతారత్నం, లక్ష్మీదేవి, పార్వతి, సత్యావతి, లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ, పద్మ, జమలమ్మ, సునీత, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---



## సింగరేణిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.!

- మహా అన్నదానంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు.

**సత్తుపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):**

సత్తుపల్లి పట్టణంలోని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్, మేనేజర్ రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ దేవీ అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు అమ్మవారిని ఆరాధించి, దసరా సంబరాలు జరుపుకోవాలి. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాలపై ఉండాలి అని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్, రామారావు (ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ ఓసి), బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్‌సి.హెచ్.పి), ఓల్డ్ సి.హెచ్.పి ఇంచార్జ్ చంద్రమౌళి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐవీ రెడ్డి, సురేష్, రఘువీర్, నరేందర్, మురళి, ఓం సాయి, రమేష్, అశోక్, బాలు, తిరుమల రావు, పొట్టి కిరణ్, రామచందర్, సందీప్, హరికుమార్, అమోస్, శ్రీధర్, రవిశంకర్, షద్రక్ బాబు తదితర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



---



## వరంగల్ జాయింట్ కలెక్టర్‌కి రేషన్ డీలర్ల వినతిపత్రం

- కమిషన్ విడుదలపై ప్రభుత్వ దృష్టి సారించాలని విజ్ఞప్తి

**వరంగల్,సెప్టెంబర్29(తెలంగాణ ముచ్చట్లు):**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా రేషన్ డీలర్లు సోమవారం వరంగల్ జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ఆరు నెలలుగా కమిషన్ అందకపోవడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఈ సందర్భంగా వివరించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే వారధిగా పనిచేస్తున్న డీలర్లు, తమకు లభించవలసిన కమిషన్ సకాలంలో అందకపోవడం వల్ల కుటుంబాల జీవనాధారం కష్టసాధ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎడ్ల సూర్యనారాయణ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాల విజయవంతమైన అమలులో డీలర్ల కృషి కీలకం. కానీ వారికి తగిన గౌరవం, సమయానికి కమిషన్ అందకపోవడం విచారకరం. ఇకపై ఆలస్యం కాకుండా చెల్లింపులు జరగాలని" పేర్కొన్నారు.రాష్ట్ర నాయకుడు బైరి కుమార్ స్వామి మాట్లాడుతూ, "డీలర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుంది. డీలర్లకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత" అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డీలర్లు పాల్గొన్నారు. సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చూపుతుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : పొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సద్దుల బతుకమ్మ పండుగకు సంపుల కవర్ల పంపిణీ

- **కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**

**చిల్కానగర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ సంపుల కవర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీల ప్రతినిధులను ఆహ్వానించి, వారికి జిహెచ్ఎంసి ద్వారా ఏర్పాటు చేసిన బతుకమ్మ సంపుల కవర్లను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, అందరూ ఆనందంగా, ఏకతాటిపై దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.




# తెలంగాణ ఆర్టీసీ బస్టాండ్లు, డిపోల పునరుద్ధరణకు మహార్దశ

- **₹108 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
- **వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి**

**వనపర్తి,సెప్టెంబర్29(తెలంగాణ ముచ్చట్లు):**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ, బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీ నిధులు కేటాయించడం జరిగిందని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి తెలిపారు. ఈ మేరకు మొత్తం ₹108 కోట్లు మంజూరు చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.

ఈ నిధులతో వనపర్తి బస్టాండ్, వనపర్తి బస్ డిపోతో పాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఆధునీకరణలో భాగంగా పేవ్‌మెంట్లు, సిసి ఆవరణలు ఏర్పాటు చేయనున్నారు.

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ— "రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించారు. వనపర్తి, పెబ్బేర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తం కానుంది" అని అన్నారు.

ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పనులు వేగంగా ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.



# జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** దమ్మాయిగూడ జర్నలిస్ట్ కాలనీలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు చిన్నా-పెద్దా తేడా లేకుండా ఒక్కటిగా చేరి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలను ఆస్వాదించారు.జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత మాట్లాడుతూ - "తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండుగ. ఈ పండుగకు రాష్ట్ర పండుగగా అధికారిక గుర్తింపు లభించడం తెలంగాణ స్త్రీ శక్తి, సాంప్రదాయాలకు గొప్ప గుర్తింపు" అని పేర్కొన్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సరూర్ నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో చోటు చేసుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ వేడుకల్లో కాలనీ మహిళలు ఆనంద, సంతోషి, లత, సువర్ణ, లక్ష్మి, అరుణ, సరస్వతి, అనన్య, సహజ, రాధిక, దీక్షిత, సత్య, భవిష్య, రేణుక, పల్లవి, శ్రావణి, పద్మ తదితరులు పాల్గొని పండుగను ఘనంగా నిర్వహించారు.

# వియత్నాంలో విరుచుకుపడ్డ తుఫాను

వియత్నాంలో బువాలోయ్ తుఫాను విరుచుకుపడిరది. సోమవారం ఉదయం తుఫాను ఊహించిన దానికంటే ముందుగానే తీరాన్ని తాకడంతో వియత్నాం అప్రమత్తం అయింది. దీంతో హై అలర్ట్ ప్రకటించారు. మధ్య, ఉత్తర వియత్నాం నుండి వేలాది మందిని తరలించారు. అన్ని విమానాశ్రయాలు మూసివేయబడ్డాయి. తుఫాను ఉత్తర తీరప్రాంత ప్రావిన్స్ హా టిన్‌హ్‌లో తీరాన్ని తాకింది. బలహీనపడే ముందు, గాలులు వాయువ్య దిశలో హా టిన్హ్ మరియు పొరుగున ఉన్న న్ఘే యాన్ ప్రావిన్స్ , మరింత లోతట్టు ప్రాంతాలకు కదులుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం నుండి బువాలోయ్ తుఫాను కారణంగా మధ్య ఫిలిప్పీన్స్‌లో 20 మంది మరణించినట్లు నివేదించబడిరది. వారిలో ఎక్కువ మంది మునిగిపోయారు. చెట్లు కూలిపోయాయి, అనేక చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడిరది. సుమారు 23,000 కుటుంబాలను 1,400 కంటే ఎక్కువ అత్యవసర ఆశ్రయాలకు తరలించారు. బువాలోయ్ తుఫాను కారణంగా వియత్నాంలో గంటకు 133 కిలోమీటర్ల (83 మైళ్ళు) వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒక మీటర్ (3.2 అడుగులు) కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కానుందని, దీని వలన వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీంతో అత్యవసర చర్యలు తీసుకున్నారు.





# జర్నలిస్టులకు అండగా ప్రజా ప్రభుత్వం

- **తెలంగాణ ఉద్యమంలో విలేకరుల త్యాగాలను స్మరించిన మంత్రి**
- **మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక చేయూత**
- **శిక్షణా తరగతుల ద్వారా వృత్తి నైపుణ్యం పెంపుదలపై దృష్టి**
- **ఇళ్ల కేటాయింపు, హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి**
- **రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)**

**హైదరాబాద్,సెప్టెంబర్29(తెలంగాణ ముచ్చట్లు):**

జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వృత్తి నిర్వహిస్తున్నారని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ వారధిగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో గ్రామీణ విలేకరి నుండి ప్రముఖ జర్నలిస్టుల వరకు అందరూ తమ వృత్తిని పక్కనబెట్టి, ప్రజా ఆకాంక్షల కోసం పోరాడారని జ్ఞాపకం చేసుకున్నారు. ఆ సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక చేయూత, ఇండ్లు కేటాయించడం, హెల్త్‌కార్డులు అందించడం వంటి అంశాలను ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపొందించడానికి శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయన్నారు.సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, జర్నలిస్టుల కోసం ఎ.ఐ., సోషల్ మీడియా, భాషా పట్టు వంటి అంశాల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 18 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలతోపాటు, ఐదు సంవత్సరాల వరకు పెన్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రమాదాలు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టులకు కూడా ఆర్థిక సహాయం అందించామని వివరించారు. త్వరలో ములుగు జిల్లాలో జర్నలిస్టుల కోసం శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిజం వృత్తి ఒత్తిడి వల్ల అకాల మరణాలు, అనారోగ్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, జర్నలిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లి లో అక్షరబ్యాసం, దసరా పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

- **సరస్వతి ఆలయంలో 200 మంది చిన్నారుల అక్షరబ్యాసం.**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** దసరా నవరాత్రుల సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని సరస్వతి అమ్మవారి ఆలయంలో అక్షరబ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్మవారి స్వరస్వతి అవతారం మూల నక్షత్రం సందర్భంగా సుమారు 200 మంది చిన్నారులకు వేదమంత్రాలతో అక్షరబ్యాసం జరిపి, పలక, బలపంతో అక్షరాలు రాయించి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.

అక్షరబ్యాసం కార్యక్రమంలో మట్టా దయానంద్ వ్యక్తిగత సహాయకుడు బత్తుల భరత్ కుమార్ కుమారుడు, ఎమ్మెల్యే డ్రైవర్ వంగల ప్రకాష్ గౌడ్ కుమారుడు, సత్తుపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్‌కుమారుడు పాల్గొని ఆశీర్వాదం పొందారు.

ఇక పట్టణంలోని వెంగలరావు కాలనీ, జవహర్ నగర్ కృష్ణ మందిరం, సింగరేణి



వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణలోనూ ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ పాల్గొన్నారు. భక్తులతో కలిసి పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు.

ఈ సందర్భంగా ప్రజలకు దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు కమల్ పాషా, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యువజన నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# దుర్గామాత అనుగ్రహంతో.. ప్రజలందరికీ మంచి జరగాలి

- **ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
- **రైటర్ బస్తీ పెద్దమ్మ గుడి, పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;** దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరికీ ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ పెద్దమ్మతల్లి, పాల్వంచ జగన్నాధపురం ఆలయాల్లో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# నియోజకవర్గ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు

- **అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీకి పలు అభివృద్ధి పనులు చేపడతాం - ఎమ్మెల్యే జారె**

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు. గతంలో నిర్మించబడిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇండ్లు అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.

ఈ నిధులతో నూతన మున్సిపాలిటీ భవనం, ఆధునిక మున్సిపల్ మార్కెట్, పబ్లిక్ టాయిలెట్లు, ట్యాంక్ బండ్ అభివృద్ధి, దొంతికుంట చెరువు అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. అదేవిధంగా అశ్వారావుపేట, దమ్మపేట, మండలపల్లి, చంద్రుగొండ బస్ స్టాండ్ల అభివృద్ధి కోసం కూడా నిధులు కేటాయించామని తెలిపారు.

నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త బీటీ రోడ్లు, రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి కూడా నిధులు సమీకరించామని, త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎమ్మార్వో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పలు శాఖల అధికారులు, మండల నాయకులు జూపల్లి ప్రమోద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కార్పొరేటర్ శాంత సాయిజెన్ శేఖర్**

**నాచారం, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** నాచారం డివిజన్‌లో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వారి నివాసంలో ప్రత్యేకంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పూలతో అలంకరించిన బతుకమ్మలను సమర్పించారు. కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.అదేవిధంగా అన్నపూర్ణ కాలనీలో కూడా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. స్థానిక మహిళలు వర్ణరంజిత పూలతో బతుకమ్మలను సిద్ధం చేసి సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ ఆడిపాడారు. కార్పొరేటర్ ఈ వేడుకల్లోనూ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ - "బతుకమ్మ పండుగ మన సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఇలాంటి పండుగల వల్ల మన ఆచారాలు,సంప్రదాయా లు నిలిచి పోతాయి"అన్నారు. బతుకమ్మలతో వేదిక మొత్తం కళకళలాడగా, పాటలతో, నృత్యాలతో, సంతోష కిలకిలారావాలతో పండుగ వాతావరణం నెలకొంది.

# పోయిరా బతుకమ్మ పోయిరా

**హనుమకొండ (29 సెప్టెంబర్) తెలంగాణ ముచ్చట్లు:** హనుమకొండ జోయాలుకాస్ సెంటర్లో సంబరాల్లో పాల్గొన్న మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులందరూ సంతోషంగా పాటలు పాడుతూ పాల్గొన్నారు. మహిళామణులు, చిన్నారులు నూతన వస్త్రాలతో అలరారగా పండుగ వాతావరణం మరింత అందంగా మారింది.

సాంప్రదాయ వేషధారణలో అలరారిన మహిళలు సమూహాలుగా గుమికూడి రంగురంగుల పువ్వులతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ వలయం కట్టి పాటలు పాడుతూ ఆడిపాడారు. అనేకమంది మహిళలు సద్దుల బతుకమ్మను పూజించి, పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు.

ఈ సందర్భంగా ఉత్సవ వాతావరణంలో మునిగిపోయాయి. పెద్దలు, చిన్నవారు, యువతలు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ సందడి మరింత విస్తరించింది. స్థానికులు మాట్లాడుతూ — బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. ఈ పండుగ మనలో ఐక్యత, ఆనందం, పరస్పర బంధాలను బలపరుస్తుంది అని అభిప్రాయపడ్డారు.









# చిల్కానగర్ లో సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు

**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ పరిశీలన**

**చిల్కానగర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు)**

చిల్కానగర్ డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో బతుకమ్మ పార్కులో సద్దుల బతుకమ్మ వేడుకలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్వయంగా హార్టికల్చర్ డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి అధికారు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ "బ్యాంక్ కాలనీ బతుకమ్మ పార్కులో ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ సంబరాలు జరిగేలా సమగ్రంగా ఏర్పాట్లు చేశాం. సంపులకు కొత్త పెయింటింగ్, విగ్రహాలకు అలంకరణ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా లైటింగ్, అలాగే సంపులలో నీటి సదుపాయం కల్పించాం. బీరప్ప గడ్డతో పాటు చుట్టుపక్కల 25 కాలనీల ప్రజలు ఈ పార్కులో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారు" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, హార్టికల్చర్ సూపర్వైజర్ బాలు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, బంటి తదితరులు పాల్గొన్నారు.

# పీచరలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ

**వేలేరు, సెప్టెంబర్ 29 (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. తీరొక్కా పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆడబిడ్డలు ఆటపాటలతో, కోలాటాలతో ఆరాధించారు. సాంప్రదాయ వాతావరణంలో పల్లెలో ఉత్సవం కేరింతలు కొట్టింది.సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ వేడుకలో చిన్నారులు, యువత, పెద్దలు, వృద్ధులు భారీసంఖ్యలో పాల్గొని పండగ వైభవాన్ని మరింతగా పెంచారు. పల్లె వాతావరణం బతుకమ్మ కీర్తనలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









# లలిత హాస్పిటల్ లో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి,సెప్టెంబర్29 (తెలంగాణ ముచ్చట్లు):** సంగారెడ్డి పట్టణంలో బతుకమ్మ పండుగ చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు లలిత హాస్పిటల్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. హాస్పిటల్ యజమాని డాక్టర్ లలిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వైద్యులు, సిబ్బంది, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సాంస్కృతిక వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు.

తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మను ఆవిష్కరించి, జానపద గేయాలు, కోలాటాలు, ఆటపాటలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. మహిళలు భక్తి, ఆనందాల మధ్య బతుకమ్మను ఆడుతూ, తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే గీతాలకు కదం కలిపారు. డాక్టర్ కిరణ్ సహా హాస్పిటల్ వైద్యులు, స్టాఫ్, నర్సులు, స్థానిక ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను మరింత ఉత్సాహంగా మార్చారు.

ఈ సందర్భంగా డాక్టర్ లలిత శ్రీనివాస్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలతో ప్రకృతిని సత్కరించే ఈ పండుగ భవిష్యత్ తరాలకు సాంప్రదాయాలను పరిచయం చేస్తుందని తెలిపారు.

హాస్పిటల్ ప్రాంగణం పూల వర్ణాలతో కళకళలాడి పండుగ ఔన్నత్యాన్ని ప్రతిబింబించింది. చివరగా భక్తి భావంతో బతుకమ్మ నిమజ్జనం జరిపి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

# పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 29, తెలంగాణ ముచ్చట్లు;**

పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిష్ఠాశర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమార స్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సిఐలు కరుణాకర్, చిట్టిబాబు, పాల్గొన్నారు.





# ఏథెన్స్‌లో కమ్యూనిస్టు పార్టీ ఫెస్టివల్‌కు భారీ స్పందన

గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన ఫెస్టివల్‌కు భారీ స్పందన వచ్చింది. ఏథెన్స్‌లోని ట్రిట్సిస్ పార్కులో నాలుగు రోజులపాటు జరిగిన 51వ గ్రీస్ ఒడిగిటిస్ ఫెస్టివల్ ఆదివారంతో ముగిసింది. దీనిలో వేలాదిమంది యువకులు , కార్మికులు పాల్గొన్నారు. ఫెస్టివల్ ప్రధాన నినాదం " చిన్న నిప్పు రవ్వ పెద్ద అగ్ని జ్వాలగా మారుతుంది " యువతను ఆకట్టుకుంది. ఆ ప్రాంతమంతా సోషలిజంకు సంబంధించిన బ్యానర్లు, నినాదాలతో నిండిపోయింది. కచేరీ వేదికలు, చర్చలు, ప్రదర్శనలు, సంస్కృతిని రాజకీయాలతో, కళను పోరాటంతో కలిపాయి. ఈ ఫెస్టివల్‌కు ప్రపంచవ్యాప్తంగా 35 దేశాలకు చెందిన యువ కమ్యూనిస్ట్, సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలు హాజరయ్యాయి. ఉక్రెయిన్ , రష్యా, పాలస్తీనా, ఇజ్రాయెల్, టర్కీ, సైప్రస్‌లకు చెందిన యువకులు తమకు హద్దులు తెలియదని చాటిచెప్పారు. క్యూబా, పాలస్తీనా రాయబారులు, అంతర్జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు, కమ్యూనిస్ట్ మేయర్లు, సాంస్కృతిక వ్యక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి కార్యదర్శి థోడోరిస్ కొట్సాంటిస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల్లో యువత బలాన్ని నొక్కిచెప్పారు. ఈ ఫెస్టివల్ చరిత్రలో కొత్త పేజీలు రాస్తుందన్నారు. గ్రీస్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక బిల్లును ఖండిరచారు. 13 గంటల బానిసత్వానికి కార్మికులు సిద్ధంగాలేరని , 21వ శతాబ్దంలో రోజుకు 7 గంటలు, వారానికి 5 రోజులు, 35 గంటలు, జీతాల పెంపునకు పార్టీ పోరాడుతుందన్నారు. ఇజ్రాయిల్‌కు గ్రీక్ ప్రభుత్వ సహకారాన్ని ఖండిస్తూ, తూర్పు జెరూసలేంను రాజధానిగా కలిగిన 1967 సరిహద్దుల్లో పాలస్తీనా దేశాన్ని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఫెస్టివల్ వేదిక నుంచి అక్టోబర్ 1న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పరిశ్రమలను మూసేయాలని, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా తమ గొంతులను వినిపించాలని కోరారు.

# రోడ్లపై ప్రచారాన్ని నిషేధించండి

**కరూర్ :** తమిళనాడులో కరూర్ వద్ద సినీనటుడు, టివికె పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ నిర్వహించిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో చికిత్స పొందుతూ ఆదివారం మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 40కు చేరుకుంది. మరో 50 మందికి పైగా గాయపడగా వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తొక్కిసలాట ఘటన బాధితుల్ని ఆదివారం సిపిఎం నాయకులు పరామర్శించారు. పార్టీ ఎంపీ ఆర్. సచ్చిదానందం, పార్టీ ఎమ్మెల్యే ఎం. చిన్నదురై, ఇతర నాయకులతో కలిసి సంఘటనా స్థలాన్ని పొలిట్ బ్యూరో సభ్యుడు కె. బాలకృష్ణన్ సందర్శించారు. ఈ సందర్భంగా బాలకృష్ణన్ మాట్లాడుతూ రోడ్లపై ప్రచారాలను తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇలాంటి ప్రచారాలపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన తమిళనాడు రాజకీయ చరిత్రలో అపూర్వమైన విషాదమని తెలిపారు.



గతంలో ప్రముఖ రాజకీయ ర్యాలీల కోసం 30 నుంచి 40 లక్షల మంది గుమిగూడినప్పటికీ, ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు. ప్రచారాల కోసం ప్రజా రహదారులను అడ్డుకునే పద్ధతిని బాలకృష్ణన్ ఖండిరచారు. 'ప్రధాన రహదారులను అడ్డుకోని ర్యాలీలు నిర్వహించడం ఈ సంఘటనకు ప్రాథమిక కారణం. కూర్చోవడానికి, నీరు, ఆహారం కోసం సరైన ఏర్పాట్లు ఉన్న ప్రదేశాలకు మాత్రమే రాజకీయ పార్టీలు ప్రచారానికి అనుమతి తీసుకోవాలి' అని అన్నారు. రోడ్లపై రాజకీయ ప్రచారాలను వెంటనే నిషేధించాలని, అలాగే ఈ ఘటనపై ఏడాదిలోపు విచారణను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# లడఖ్ ప్రజలు, సంస్కృతిపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడి

**న్యూఢిల్లీ:** లడఖ్ ప్రజలు, వారి సంస్కృతి, సాంప్రదాయాలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. లడఖ్‌ను ఆరవ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. ''లడఖ్ ప్రజలు తమ గొంతుకను వినిపించాలని భావించారు. బదులుగా బిజెపి నలుగురు యువకులను చంపి, సోనమ్ వాంగ్‌చుక్‌ను జైలులో పెట్టింది. హత్యను ఆపండి. హింసను ఆపండి. బెదిరింపులను ఆపండి'' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. లడఖ్‌కు ఒక గొంతుక ఇవ్వాలని, ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. లెహ్‌లో వరుసగా ఐదవరోజు కర్ఫ్యూ కొనసాగుతోంది. ఆంక్షల సడలింపుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ కవిందర్ గుప్తా భద్రతా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు ఆదివారం ప్రకటించాయి. పగటిపూట ఆంక్షలను సడలించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. శనివారం లె%ప%ష పట్టణంలో మొదటిసారి దశలవారీగా నాలుగు గంటలపాటు ఆంక్షలను సడలించారు. పట్టణంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కర్ఫ్యూ విధించిన ప్రాంతాల్లో పోలీసులు, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి సిబ్బందిని మోహరించినట్లు సమాచారం.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఖాళీ కడుపుతో కొబ్బరి తింటే లాభమా?

రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల ఆరోగ్యం, చర్మానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. కొబ్బరి, దాని నీరు రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడిరచాయి. పచ్చి కొబ్బరిని అనేక వంటకాల్లో కూడా ఉపయోగిస్తారు. ఇది చర్మానికి, ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. పచ్చి కొబ్బరి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే కొవ్వులు చర్మానికి పోషణ అందించి, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. అలాగే కొబ్బరి నూనెలో ఉండే కొవ్వు ఆమ్లాలు చర్మ సమస్యలకు చెక్ పెడుతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల గట్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదపడుతుంది. కొబ్బరిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది. కొబ్బరిలోని పోషకాలు ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్ జుట్టుని పొడుగ్గా పెరిగేలా చేస్తుంది. దీంతో జుట్టు షైనీగా మారుతుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించి, ఒత్తుగా దృఢంగా పెరిగేలా చేస్తుంది. పచ్చి కొబ్బరి ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని లోపలి నుండి మెరుగుపరచడంలో, ప్రకాశవంతంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడం ద్వారా, ఇది ఎల్లప్పుడూ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. మలబద్ధకానికి చక్కటి పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి.



## వెల్లుల్లి తొక్కలు పనికిరానివి కాదు..
### ఆ సమస్యలకు దివ్యౌషధం..!

వెల్లుల్లిని పురాతన కాలం నుండి ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఆయుర్వేద ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నారు. కానీ, వెల్లుల్లి తొక్కలు పనికిరానివిగా భావించి వాటిని పారేస్తుంటారు. ఇప్పుడు వెల్లుల్లి లాగే, వెల్లుల్లి తొక్కలు కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని తెలిస్తే ఆశ్చర్యపోతారు.. వెల్లుల్లి తొక్కలు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. వెవెల్లుల్లి తొక్కలు ఉబ్బసం, పాదాల వాపును తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఆస్తమాలో ప్రయోజనకరం: ఆస్తమా రోగులు దీనిని తీసుకుంటే ఆస్తమా నుండి గణనీయమైన ఉపశమనం పొందవచ్చు. దీని కోసం, వారు వెల్లుల్లి తొక్కలను మెత్తగా రుబ్బి, ఉదయం, సాయంత్రం తేనెతో కలిపి తింటూ ఉంటే, త్వరలోనే మంచి ఫలితం ఉంటుంది. చర్మ సమస్యలను తగ్గిస్తుంది:దురద, తామర వంటి చర్మ సమస్యలతో బాధపడేవారికి వెల్లుల్లి తొక్కలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వెల్లుల్లి తొక్కలను కొన్ని గంటలు నీటిలో నానబెట్టి, ఆ నీటిని ఉపయోగించి ప్రభావిత ప్రాంతాలను శుభ్రం చేయాలి. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. చర్మంపై దురద, చికాకు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పాదాల వాపును తగ్గిస్తుంది: వెల్లుల్లి తొక్కలు పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించి, నీరు గోరువెచ్చగా అయిన తర్వాత, మీ పాదాలను కాసేపు అందులో నానబెట్టడం వల్ల పాదాల వాపులు వంటి సమస్యలు తగ్గుతాయి. జుట్టు సమస్యలు తగ్గుతాయి: వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించి, అవి చల్లబడిన తర్వాత మీ జుట్టుకు బాగా అప్లై చేయాలి. లేదంటే వాటిని మెత్తగా పేస్ట్ చేసి తలకు అప్లై చేసుకోవచ్చు. తర్వాత తేలికపాటి షాంపుతో తలను శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే.. చుండ్రు, దురదతో కూడిన జుట్టు మూలాల నుండి ఉపశమనం కలిగిస్తుంది.



## ఈ లక్షణాలు ఉన్నాయా.. జాగ్రత్త!

మనం ఆరోగ్యంగా ఉండాలన్నా, బలంగా ఉండాలన్ని విటమిన్లు, పోషకాలు ఎంతో అవసరం. అవాంటి వాటిలో కాల్షియం కూడా ఒకటి. ఇది కరెక్ట్‌గా ఉన్నప్పుడు మన శరీరం మొత్తం బలంగా ఉంటుంది. కానీ మన శరీరంలో కాల్షియం స్థాయిలు కొంచెం తగ్గినా మనం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. మన శరీరానికి కాల్షియం ఎంత ముఖ్యమో కొందరు ఆరోగ్య నిపుణులు వివరించారు. కాల్షియం లోపం వల్ల మొదట ఎముకలు బలహీనపడటం స్టార్ట్ అవుతుందని, దీర్ఘకాలంలో, ఇది బోలు ఎముకల వ్యాధికి దారితీస్తుంది చెబుతున్నారు. అంటే చిన్న గాయాలు తగిలినా ఎముకలు విరిగిపోయే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. కండరాల నొప్పి: కాల్షియం లోపం వల్ల కండరాల బలహీనత, తిమ్మిర్లు వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో, వ్యాయామం చేసేటప్పుడు కండరాల తిమ్మిర్లు వస్తుంటాయి. ఎందుకంటే కండరాలు సాగడానికి, అవి బలంగా ఉండడానికి కాల్షియం ఎంతో అవసరం. దీని లోపం వాటి పనితీరును దెబ్బతీస్తుంది. దంత సమస్యలు: కాల్షియం లోపం దంత ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. పంటి ఎనామిల్‌లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఒక వేళ అందులో కాల్సియం స్థాయిలు తగ్గితే దంతాలు బలహీనంగా మారుతాయి. అంతేకాకుండా ఇది దంతక్షయానికి కూడా దారితీస్తుంది. ఇది చిగుళ్ల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. హార్ట్‌బీట్‌లోల మార్పులు: గుండె ఆరోగ్యానికి కాల్షియం కూడా చాలా అవసరం. ఒక వేళ మీకు కాల్షియం లోపం ఉంటే రక్తపోటు, హృదయ స్పందనలో హెచ్చుతగ్గులను చూస్తారు. గుండె, వాస్కులర్ ఆరోగ్యంపై ఈ ప్రభావం తీవ్రమైన దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తుంది. మెదడుపై ప్రభావం: కాల్షియం లోపం జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిరాకు, నిద్రలేమికి కూడా కారణమవుతుంది. ఒక వేళ మీరు కాల్షయం లోపంతో బాధపడుతుంటే మీరు నాడీ సంబంధిత లక్షణాలలో బద్ధకం, ఏకాగ్రతను కోల్పోవడం జరుగుతుంది. కాల్షియం లోపాన్ని అధిగమించడానికి మీరు మీ రోజువారి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యం మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, పాలకూర, నారింజ, బాదం వంటి వాటిని చేర్చుకోండి. కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తినండి, అవసరమైతే సప్లిమెంట్ల కోసం నిపుణుడిని సంప్రదించండి. మంచి ఆరోగ్యానికి కాల్షియం అవసరమని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి.

## స్కిప్పింగ్‌తో డేంజర్ వ్యాధులు పరార్..



అందరికీ జిమ్‌కు వెళ్లడానికి సమయం ఉండదు. అటువంటి పరిస్థితిలో ఒక సులభమైన, చవకైన, ఎంతో ప్రభావవంతమైన వ్యాయామం ఒకటుంది. అవును, ఇంట్లోనే ఉండి ఈజీగా ఈ ఎక్సర్‌సైజ్ చేసుకోవచ్చు. దీంతో రెట్టింపు ప్రయోజనం పొందుతారు. అది మరెంటో కాదు.. తాడుతో ఆడటం.. అదే స్కిప్పింగ్.. అందరికీ తెలిసిన స్కిప్పింగ్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి. నేటి ఉరుకులు, పరుగుల వేగవంతమైన జీవితంలో మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒక సవాలు కంటే తక్కువేం కాదు. ఆరోగ్యంగా ఉండటానికి మంచి ఆహారంతో పాటు సరైన వ్యాయామం కూడా చాలా అవసరం. అయితే, అందరికీ జిమ్‌కు వెళ్లడానికి సమయం ఉండదు. అటువంటి పరిస్థితిలో ఒక సులభమైన, చవకైన, ఎంతో ప్రభావవంతమైన వ్యాయామం ఒకటుంది. అవును, ఇంట్లోనే ఉండి ఈజీగా ఈ ఎక్సర్‌సైజ్ చేసుకోవచ్చు. దీంతో రెట్టింపు ప్రయోజనం పొందుతారు. అది మరెంటో కాదు.. తాడుతో ఆడటం.. అదే స్కిప్పింగ్.. అందరికీ తెలిసిన స్కిప్పింగ్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి. అవును, స్కిప్పింగ్ రోజుకు కేవలం 15 నిమిషాల పాటు స్పిప్పింగ్ చేయటం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది మీ శారీరక ఆరోగ్యానికే కాకుండా మీ మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇది మీరు ఇంట్లో లేదా ఎక్కడైనా తక్కువ సమయంలో చేయగలిగే పూర్తి శరీర వ్యాయామం. రోజుకు కేవలం 15 నిమిషాలు ఇలా స్కిప్పింగ్ చేయటం వల్ల ఫిట్‌నెస్ మెరుగుపడటమే కాకుండా అనేక తీవ్రమైన వ్యాధులను కూడా నివారించవచ్చు. బరువు తగ్గడానికి ప్రభావవంతంగా ఉంటుంది స్కిప్పింగ్ వల్ల అధిక మొత్తంలో కేలరీలు బర్న్ అవుతాయి. దాదాపు 15 నిమిషాలు ఈ వ్యాయామం చేయటం వల్ల 200 నుండి 300 కేలరీలు బర్న్ అవుతాయి. ఇది వేగంగా బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. మెడమీద పుట్టుకొచ్చిన రెండో తల..! 16ఏళ్ల పాటు శరీరంలోనే దాక్కుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది ఇది గుండెను బలోపేతం చేసే, రక్త ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన కార్డియో వ్యాయామం. గుండెపోటు, అధిక రక్తపోటు వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది క్రమం తప్పకుండా స్కిప్పింగ్ చేయటం వల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి, పగుళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కండరాలను టోన్ చేస్తుంది ఈ వ్యాయామం కాళ్ళు, తొడలు, కడుపు, భుజాల కండరాలను చురుగ్గా ఉంచుతుంది. వాటిని బలంగా చేస్తుంది.

# ఉపవాసంలో సాబుదానా తింటున్నారా..?

నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. నవరాత్రి సమయంలో చాలా మంది ఉపవాసం ఉంటారు. కొందరు ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉంటారు. మరికొందరు మొత్తం తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. అయితే, ఉపవాసంలో అనేక రకాల ఆహారాలు ఉండవు. బదులుగా, బంగాళాదుంప చాట్, బంగాళాదుంప కూర, సబుదాన కిచిడి లేదా బుక్వీట్ పిండి రోటీలు వంటి కొన్ని వంటకాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెప్పాలంటే, ఉపవాస భోజనంలో సాబుదాన తప్పనిసరిగా ఉంటుంది. అయితే, దీనిని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. సబుదాన..ఈ ముత్యం లాంటి తెల్లటి వస్తువు ఉపవాస భోజనంలో విస్తృతంగా వినియోగిస్తారు.. సబుదానలో కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణం కావడం సులభం. అయితే, పోషకాహార నిపుణులు మాత్రం సబుదాన అతిగా తినడం పట్ల హెచ్చరిస్తున్నారు. నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. సబుదానాలో స్టార్చ్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర వేగంగా పెరుగుదలకు కారణమవుతుంది. అందువల్ల సబుదానను అధికంగా తినకుండా ఉండమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర పెరుగుదలకు దారితీస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఎక్కువ. షుగర్ పేషెంట్లు జీఐ తక్కువుండే ఆహారాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. సాబుదానాలో కార్బోహైడ్రేట్ల శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహంతో బాధపడేవారు సాబుదానాకు దూరంగా ఉండటం అత్యవసరం అంటున్నారు. ముఖ్యంగా నవరాత్రి ఉపవాసం సమయంలో కేవలం సగ్గుబియ్యం లేదా సాబుదానా మాత్రమే తీసుకోవడం వల్ల ఈజీగా బరువు తగ్గొచ్చు అనుకుంటారు కొందరు. కానీ, ఇది పొరపాటే అంటున్నారు. సాబుదానాలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు రెండూ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ బరువు తగ్గించడం పక్కన పెడితే మరింత వేగంగా మీ బరువును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జడ్పీటీసీ రేసులో యువనాయకుడు ఇల్లందుల విజయ్!

- తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన విజయ్
- చిల్పూర్ ప్రత్యేక మండల డిమాండ్‌లోను కీలక భూమిక పోషించిన విజయ్
- తెలంగాణ ఉద్యమం నుంచి యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి వరకు విజయ్ ప్రయాణం
- బిఆర్ఎస్‌లో మొదలై, కాంగ్రెస్‌లో బలపడిన రాజకీయ పయనం
- వివాదరహిత నాయకుడిగా, సామ్యవాదిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు
- జడ్పీటీసీ రేసులో యువనాయకుడు ఇల్లందుల విజయ్

**చిల్పూర్(తెలంగాణ ముచ్చట్లు):**

జనగామ జిల్లా చిల్పూర్ మండలం జడ్పీటీసీ స్థానం రాజకీయ చర్చలకు కేంద్రంగా మారింది. ఈసారి ఆ స్థానాన్ని ఎస్.సి. సామాజిక వర్గానికి రిజర్వ్ చేయడంతో స్థానికంగా పోటీ వాతావరణం ఉత్సాహంగా మారింది. ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్ టికెట్ రేసులో ముందంజలో ఉన్నారని ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.

తెలంగాణ ఉద్యమ కాలంలో విజయ్ చురుకైన పాత్ర పోషించారు. ముఖ్యంగా చిల్పూర్‌ను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున జరిగిన ఉద్యమంలో ఆయన కీలకంగా పని చేసి ప్రజాదరణ పొందారు. ఈ ఉద్యమాల్లో పాల్గొనడం ద్వారా యువతలో ఆయనకున్న గుర్తింపు మరింత పెరిగింది.

విజయ్ రాజకీయ ప్రస్థానం బిఆర్ఎస్ పార్టీలో ప్రారంభమైంది. అయితే తర్వాతి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ యువజన విభాగంలో ఆయన చురుకుగా పనిచేస్తూ, యువజన కాంగ్రెస్ (సంస్థాగత) ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ విజయంతో పార్టీ శ్రేణుల్లో ఆయన స్థానం బలపడింది.

స్థానికంగా విజయ్ వివాదరహితుడిగా, సామ్యవాదిగా పేరు తెచ్చుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండడం ఆయనకున్న మరో ప్రత్యేకత. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యకు సన్నిహితుడిగా ఉండటం ఆయన రాజకీయ ప్రయాణానికి మరింత బలం చేకూరుస్తోంది.

మొత్తం మీద, చిల్పూర్ మండల జడ్పీటీసీ పోటీ కాంగ్రెస్‌లో ఆసక్తికరంగా మారింది. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన యువనాయకుడు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయవంతంగా ఎదుగుతున్న ఇల్లందుల విజయ్ టికెట్ రేసులో ముందంజలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.







# హీరో విజయ్ ఇంటికి బాంబు బెదిరింపులు

**చెన్నై:** తమిళ స్టార్ హీరో విజయ్ ఇంటికి బాంబ్ బెదిరింపుల మెయిల్ వచ్చింది. శనివారం రాత్రి విజయ్ సభలో తొక్కిసలాట జరిగి 39 మంది మరణించిన నేపథ్యంలో విజయ్ ఇంటికి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఈ రోజు ఉదయం 9:30ని ప్రాంతాలో చెన్నైలోనిలోని విజయ్ నివాసంలో బాంబులు పెట్టినట్లు దుండగులు రాష్ట్ర డీజీపీ ఆఫీసుకు ఈమెయిల్ చేశారు. అలాగే విజయ్ ఇంట్లోని టెలిఫోన్‌కి కాల్ చేసి.. మరికొద్ది సేపట్లో ఇంటిని కూల్చేస్తున్నామని బెదిరించారు. దీంతో అప్రమత్తం అయిన అధికారులు హుటాహుటిన బాంబ్ స్క్వాడ్ తో వెళ్లి ఇంటి లోపల, బయట అణువణువున తనిఖీ చేసింది. అయితే హీరో విజయ్ ఇంట్లో ఎటువంటి బాంబులు, వాటి ఆనవాళ్లు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.





# లైంగిక వేధింపుల ఆరోపణలు..

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో చైతన్యానంద సరస్వతి అనే బాబాపై లైంగిక వేధింపుల ఆరోపణలు తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ బాబాను ఆదివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు. బాబా తమను లైంగికంగా వేధించాడంటూ ఆ కాలేజీలోని 17 మంది విద్యార్థినులు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసభ్య పదజాలంతో దూషించడం, అభ్యంతరకర సందేశాలు పంపడంతో పాటు విదేశీ పర్యటన పేరుతో మభ్యపెట్టేవాడని వారు ఆరోపించారు. విచారణలో దాదాపు 32 మంది వాంగ్మూలం ఇవ్వగా.. అందులో 17 మంది బాబాపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. వీటి ఆధారంగా ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో బాబా పరారయ్యాడు. ఆయన కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఆగ్రాలోని ఓ హోటల్‌లో పట్టుకున్నారు. విచారణ అనంతరం కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

- మహిళల సమూహగానాలు, బతుకమ్మ చుట్టూ వలయం కట్టి ఆడిపాడటం ప్రధాన ఆకర్షణ.
- సద్దుల బతుకమ్మకు పిండివంటల నైవేద్యం సమర్పణ.
- కొత్త వస్త్రాలతో పిల్లలు, మహిళల సందడి.
- మండల వ్యాప్తంగా గ్రామాలన్నీ పండుగ వాతావరణంలో మునిగిపోవడం.
- బతుకమ్మను తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించడం.

**స్టేషన్ ఘనపూర్, (29 సెప్టెంబర్) తెలంగాణ ముచ్చట్లు**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోనీ వివిధ గ్రామాలలోసద్దుల బతుకమ్మ ఉత్సవం ఘనంగా

తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మను మహిళలు ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. పువ్వులతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ మహిళలు వలయం కట్టి పాటలు పాడుతూ ఆడిపాడారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొన్న చిన్నాపెద్దా మహిళల సందడి వాతావరణాన్ని మరింత రంగులమయం చేసింది.

చరిత్రాత్మకంగా చూసినప్పుడు బతుకమ్మ పండుగ మూలాలు చాళుక్యుల కాలం (10వ శతాబ్దం) వరకూ వెళ్తాయని ఆధారాలు చెబుతున్నాయి. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు — ప్రకృతి పూజ, శక్తి ఆరాధన, మహిళా ఐక్యతకు ప్రతీక. వానాకాలం ముగిసి, కొత్త పంట కోతకు సిద్ధమయ్యే ఈ కాలంలో, ప్రకృతికి కృతజ్ఞతగా పువ్వులతో బతుకమ్మను అలంకరించి పూజించడం వెనుక లోతైన భావన ఉంది.

బతుకమ్మ అనేది మహిళల ఆధ్యాత్మిక ఉత్సవమే కాదు, సామాజిక బంధాలను బలపరచే వేదిక కూడా. సద్దుల బతుకమ్మ రోజున తయారు చేసే వంటకాలు, పిండి వంటలు కేవలం ఆహారం కాదు — పంచుకోవడం, కలసి ఉండడం అనే సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

ఈ రోజుల్లో పట్టణీకరణ, ఆధునిక జీవనశైలులు వేగంగా మారుతున్న వేళలో కూడా, మహిళలు బతుకమ్మను ఇంత ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమైన విషయం. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం మన సాంస్కృతిక మూలాలను గుర్తుచేసే శక్తివంతమైన పండుగ.

కాబట్టి సద్దుల బతుకమ్మ లాంటి పండుగలు కేవలం సాంప్రదాయం కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలు అని చెప్పాలి. ఇవి భవిష్యత్ తరాలకు సాంస్కృతిక వారసత్వాన్ని అందించే జీవనోత్సవాలు.













# సద్దుల బతుకమ్మను కుటుంబంతో కలిసి జరుపుకున్న ఎంపీ కడియం కావ్య

**హనుమకొండ,సెప్టెంబర్29 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగలో భాగంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.

హనుమకొండ కనకదుర్గ కాలనీలోని తన నివాసంలో బంధువులు, స్నేహితులు, మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చి ఆడిన ఎంపీ, పూల వనరులతో ప్రకృతిని సత్కరించే ఈ పండుగ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

సద్దుల బతుకమ్మతో తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ విజయవంతంగా ముగుస్తుందన్నారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, మహిళా శక్తి, ఐక్యత, సంప్రదాయాల సమ్మేళనం అని పేర్కొన్నారు. కుటుంబంతో కలిసి పిండివంటలు పంచుకోవడం సౌభ్రాతృత్వానికి నిదర్శనం అని వివరించారు.

ప్రతి కుటుంబం బతుకమ్మను ఘనంగా నిర్వహించాలని ఎంపీ పిలుపునిచ్చారు. వరంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సందడి కొనసాగుతుండగా, ఎంపీ కుటుంబంతో కలిసి ఆడిన బతుకమ్మ స్థానికులకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

# నక్సల్ రహిత భారత్ సదస్సులో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** దేశంలో నక్సలిజం శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు పడుతున్న వేళ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన ఆయన, వారు ఆయుధాలు వదిలి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఈ క్రమంలో భద్రతా దళాల నుంచి ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోమని అమిత్ షా హామీ ఇచ్చారు.'నక్సల్ రహిత భారత్'పై ఢిల్లీలో నిర్వహించిన సదస్సు ముగింపు సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. ఇటీవల మావోయిస్టుల నుంచి వచ్చిన లేఖపై స్పందిస్తూ, ''ఇప్పటివరకు జరిగినది పొరపాటేనని వారు పేర్కొనడం గమనార్హం. కాల్పుల విరమణ ప్రకటించాలని, లొంగిపోవాలనుకుంటున్నామని వారు సూచించారు. కానీ లొంగిపోవాలనుకుంటే విరమణ అవసరం లేదు. ఆయుధాలు వదిలి ముందుకు రండి. స్వాగతించేందుకు సిద్ధంగా ఉన్నాం'' అని పేర్కొన్నారు.మావోయిస్టులు చట్టబద్ధంగా జీవితాన్ని కొనసాగించాలనుకుంటే, కేంద్రం వారి పునరావాసానికి, పునర్నిర్మాణానికి పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. అభివృద్ధి లేకపోవడమే హింసకు కారణమన్న వాదనలను తోసిపుచ్చారు. ''మావోయిస్టు హింస వల్లే అనేక ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి'' అని విమర్శించారు.మావోయిస్టుల హింసపై మౌనం వహిస్తూ, వారిని సిద్ధాంతపరంగా మద్దతిస్తున్న వామపక్షాలను అమిత్ షా ప్రశ్నించారు. ''ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ప్రారంభించినప్పుడు మానవ హక్కుల పేరు చెప్పి విమర్శలు చేసేవారు, గిరిజన బాధితుల కోసం ఆగిపోయిన అభివృద్ధిని ఆ పార్టీలు ఎందుకు అడగడం లేదు '' అని ప్రశ్నించారు.నక్సలిజంపై కేంద్రం చేస్తున్న చర్యలు చివరి దశలో ఉన్నాయని, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని అమిత్ షా పునరుద్ఘాటించారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in